# కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు




ఎర్రవెల్లిలోని తన స్వగృహంలో బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అధ్యక్షతన సోమవారం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేసీఆర్‌తో ఎమ్మెల్సీలు సత్యవతి రాథోడ్, శంభీపూర్ రాజు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఉన్నారు.






కేసీఆర్‌తో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్




కేసీఆర్‌తో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రావుల శ్రీధర్ రెడ్డి



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవితతో కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత, సోదరి నివేదిత

## పార్టీ మారే ఆలోచన లేదు బీఆర్ఎస్‌తోనే ఉంటా

- కేటీఆర్ సమావేశం గురించి సమాచారం లేనందునే వెళ్లలేదు
- కేసీఆర్‌తో జరిగిన సమావేశానికి వెళ్లిన
- సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారం నమ్మొద్దు
- 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఒక్కసారి పార్టీ మారిన.. అదే చివరిసారి
- ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



సీఎం కేసీఆర్‌ను కలిసిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్, డిసెంబర్ 4 : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన సమావేశానికి వెళ్లలేదని, పార్టీ మారతాడంటూ సోషల్ మీడియాలో వస్తున్న కథనాలన్నీ అవాస్తవమని, బీఆర్ఎస్ పార్టీని వీడేది లేదని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి స్పష్టం చేశారు. సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న అసత్య ప్రచారంపై ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ తన 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఒకే ఒక్కసారి 2019లో ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ వీడి బీఆర్ఎస్‌లో చేరానని అన్నారు. ఇదే తనకు మొదటిసారి, చివరిసారి అని మరోసారి పార్టీ మారే అలోచన లేదని స్పష్టం చేశారు. సోమవారం ఉదయం కేటీఆర్ సమక్షంలో జరిగిన సమావేశానికి తనకు ఆహ్వానం లేకపోవడంతోనే వెళ్లలేదని, కేసీఆర్ అధ్యక్షతన ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో జరిగిన సమావేశంలో తాను పాల్గొన్నానని దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. కొందరు సోషల్ మీడియా వేదికగా, కొన్ని చానల్స్‌లో తాను సమావేశాలకు గైర్హాజరైనట్లుగా వస్తున్న వార్తలు అవాస్తవమన్నారు. ఇవి కేవలం కాంగ్రెస్ పార్టీ ఉద్దేశపూర్వకంగా చేస్తున్న దుష్ప్రచారం అని భావిస్తున్నట్లు తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యుడిగా ఎల్బీనగర్ ప్రజల అభివృద్ధి కోసం ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తానన్నారు.